**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేదీ.01.11.2021.**

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, తన ప్రాణాలు సైతం త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు గారికి విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ది.01.11.2021వ తేదీన ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముందుగా పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి పూలమాలలు మేసి నివాళులు అర్పించి, జెండాను ఎగుర వేసి జాతీయ జెండాకు వందనం చేసి, అనంతరం "మాతెలుగు తల్లి" రాష్ట్ర గీతాన్ని పోలీస్ అధికారులు సిబ్బందితో ఆలపించడం జరిగింది.

ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు గారు 25 సంవత్సరాల వయస్సులోనే మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు కృషిచేసిన మహనీయుడని, ఆంధ్రరాష్ట్రం కోసం తనను తాను బలిదానం చేసుకున్న గొప్ప త్యాగమూర్తి అని, ఆంధ్రుల ప్రయోజనం కోసం ఆత్మబలిదానం చేసి, అమరజీవిగా గుర్తింపబడ్డారని, భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, కనుక పొట్టి శ్రీరాములు గారు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పోలీస్ కమీషనర్ గారు అన్నారు. అనంతరం పోలీస్ కమీషనర్ గారు పోలీస్ సిబ్బందికి మిఠాయిలు అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి మేరీ ప్రశాంతి, స్పెషల్ బ్రాంచ్ ఏ.సి.పి. శ్రీ కె.వి.వి.ఎన్.వి. ప్రసాద్ గారు, హెడ్ క్వార్టర్ ఏ.సి.పి. శ్రీ చెంచి రెడ్డి, ఇన్‌స్పెక్టర్‌లు, ఆర్.ఐ.లు, ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐ.లు మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

--xx--